దసరా శుభాకాంక్షలు



దసరా పండుగను పురస్కరించుకొని పద్మశాలీ ప్రజా సంఘం ప్రతినిధులు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్‌ను ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పద్మశాలీ ప్రజాసంఘం అధ్యక్షుడు తలకొక్కుల సంజీవ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బింగి నవీన్‌కుమార్, ఉపాధ్యక్షుడు దోమరాజు, కార్యదర్శి పున్నా సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి మార్గం అమర్, కుమార్, చిందకింద వంశీ, బల్ల ప్రశాంత్, నవీన్ పాల్గొని ఎమ్మెల్యేకు శాలువా కప్పి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. - కవాడిగూడ, ఆంధ్రజ్యోతి

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను దసరా సందర్భంగా పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నేత పాశం రవి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపాల్‌ను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. - చిక్కడపల్లి, ఆంధ్రజ్యోతి



విజయదశమిని పురస్కరించుకుని అంబర్‌పేట మహంకాళి ఆలయంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దంపతులు, బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకట్‌రెడ్డిలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. - రాంనగర్, ఆంధ్రజ్యోతి



దసరా పండుగ సందర్భంగా మాజీమంత్రి జగదీష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిసిన మాజీ కార్పొరేటర్ బి.వెంకట్‌రెడ్డి - రాంనగర్, ఆంధ్రజ్యోతి

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం: డా. లక్ష్మణ్



లక్ష్మణ్‌ను కలిసిన వినయ్‌కుమార్

చిక్కడపల్లి, అక్టోబరు 5(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ ఓబీసీమోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డా. కె లక్ష్మణ్ అన్నారు. దసరా సందర్భంగా ఆయనను ఆదివారం బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్‌కుమార్ కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా. లక్ష్మణ్ మాట్లాడుతూ అమలు కాని ఆరు గ్యారెంటీల పేరిట కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, పదేళ్ల బీఆర్ఎస్ జిమ్మిక్కులు చేసిందని ఆ రెండు పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటును ఎవరూ అడ్డుకోలేరని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

లక్కీడ్రా విజేతలకు బహుమతుల అందజేత

రాంనగర్, అక్టోబరు 5(ఆంధ్రజ్యోతి): బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ఎమ్మెల్యే ముఠా గోపాల్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 30న రాంనగర్ గుండూలోని బతుకమ్మ చౌక్‌లో అఖిలపక్షం ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో లక్కీ డ్రాలో గెలుపొందిన వారికి ఆదివారం రాంనగర్ ఈ సేవ వద్ద జరిగిన కార్యక్రమంలో బహుమతుల ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి రాంనగర్‌లోని శ్రీనివాస షాపింగ్‌మాల్ తరపున పట్టు చీరను విజేత స్వాతికి అందజేశారు. ద్వితీయ, తృతీయ బహుమతితో పాటు మొత్తం 16 బహుమతులను విజేతలకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ, అఖిలపక్షం నాయకులు నేత శ్రీనివాస్, కె.మాధవ్, విజయ్‌యాదవ్, కరణం సురేష్, బల్ల శ్రీనివాస్‌రెడ్డి, చిట్టి, సురేందర్, పాశం సాయికృష్ణయాదవ్, ఆర్.నరేష్, బొట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంతృప్తినిచ్చేవి సేవా కార్యక్రమాలు



కుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్న సుబ్బారావు, నమశ్శివాయ తదితరులు

చిక్కడపల్లి, అక్టోబరు 5(ఆంధ్రజ్యోతి): సేవా కార్యక్రమాలు సంతృప్తినిస్తాయని సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండీ బండారు సుబ్బారావు అన్నారు. అవోపా(ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సంస్థ కార్యాలయంలో ఆదివారం సంస్థ సేవా కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో 48మందికి కుట్టుమిషన్లు, ఉన్నత విద్య కోసం పేద విద్యార్థులకు 2లక్షల ఆర్థికసాయం, ఆరు అనాథాశ్రమాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం లో అవోపా హైదరాబాద్ అధ్యక్షుడు రేణికుంట్ల నమశ్శివాయ, ప్రధాన కార్యదర్శి మధుపల్లి రవిగుప్తా, కోశాధికారి మాకం బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నాట్యగురువు కూన ప్రియదర్శినికి డాక్టరేట్



కూన ప్రియదర్శినికి డాక్టరేట్ ప్రదానం చేస్తున్న సుధాచంద్రన్ తదితరులు

అంబర్‌పేట, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేటకు చెందిన భరతనాట్య గురువు కూన ప్రియదర్శినికి అమెరికా యూనివర్సిటీ డాక్టరేట్ లభించింది. ఇటీవల ఆగ్రాలో జరిగిన కార్యక్రమంలో సుధాచంద్రన్ ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేశారు. భరతనాట్యంలో ప్రియదర్శిని చేస్తున్న సేవలకు అమెరికా దేశం జార్జియా డీజీటల్ యూనివర్సిటీ ఈ అవార్డు ప్రదానం చేసినట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్యాన్స్ మాస్టర్ సిరాజ్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



గ్రూప్-1కు ఎంపికైన సభ్యులను సన్మానిస్తున్న ఓఎస్‌డీ వేముల శ్రీనివాస్, ఐపీఎస్ ఉప్పల శివకుమార్

ప్రజాసేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలి : ఓఎస్‌డీ

ముషీరాబాద్, అక్టోబర్ 5(ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ప్రజా సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సీఎం ఓఎస్‌డీ వేముల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం ముషీరాబాద్‌లోని వాసవీ ఆర్యవైశ్య భవనంలో వాసవీ ఫౌండేషన్ ఫర్ ఎంపవర్‌మెంట్(వీఎఫ్ఈ) ఆధ్వర్యంలో గ్రూప్-1కు ఎంపికైన అభ్యర్థులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రూప్-1 ఎంపికైన అభ్యర్థులు సామాజిక బాధ్యతతో ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించేలా పని చేసినప్పుడే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అందుకు గ్రూప్-1కు ఎంపికైన సభ్యులు తమ వంతు కృషి చేయాలన్నారు. అనంతరం గ్రూప్-1కు ఎంపికైన సభ్యులను ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐపీఎస్ ఉప్పల శివకుమార్, మాజీ ఐఏఎస్ ఎం. జగదీశ్వర్, వీఎఫ్ఈ అధ్యక్షుడు కె. శివకుమార్, పద్మశ్రీ రమేష్ గెల్లీ, బి శ్రీనివాస్, సుబ్బరాజు, రన్‌వీర్, నీరజ్‌గెల్లీ పాల్గొన్నారు.



దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నాట్యగురువు నిర్మలాప్రభాకర్ ఆధ్వర్యంలో కనకదుర్గ నృత్యవిభావరి నృత్య కళాశాలలో చండీ అవతారం, అమ్మవారి శ్లోకాలు తదితర అంశాలకు అనుగుణంగా చిన్నారులు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. - చిక్కడపల్లి, ఆంధ్రజ్యోతి

పాలస్తీనా సమస్య మతపరమైనది కాదు

పలువురు వక్తలు

కవాడిగూడ, అక్టోబరు 5(ఆంధ్రజ్యోతి): పాలస్తీనా సమస్య మతపరమైన అంశం కాదని మానవతా సమస్య అని ఇండియన్ పీపుల్ ఇన్ సాలిడారిటీ విత్ పాలస్తీనా నిర్వాహకులు అన్నారు. రెండు సంవత్సరాలుగా గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేథాన్ని వ్యతిరేకిస్తూ ఇండియన్ పీపుల్ ఇన్ సాలిడారిటీ విత్ పాలస్తీనా, బీడీఎస్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో పాలస్తీనాకు సంఘీభావంగా ఆదివారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. దేశ వ్యాప్తంగా చేపట్టిన ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన ఈ నిరసన ప్రదర్శనలో యాక్టివిస్టులు మేథావులు, డాక్టర్లు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇజ్రాయిల్ చర్యలను ఖండిస్తూ పాలస్తీనాకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో యాక్టివిస్టులు ఆనంద్, భార్గవి, బీడీఎస్ ఇండియా ప్రతినిధి శ్రీజ మాట్లాడుతూ, ఇజ్రాయిల్ వలసవాద అపార్టీడ్ విధానాలకు వ్యతిరేకంగా దౌత్య వాణిజ్య విద్య, సాంస్కృతిక బహిష్కరణే లక్ష్యంగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో బహిష్కరణ, పెట్టుబడుల ఉపసంహరణ, ఆంక్షలు అనే అంతర్జాతీయ ఉద్యమం జరుగుతుందన్నారు. కొన్ని నెలలుగా భారతదేశంలో సైతం ఈ ఉద్యమం విస్తరించిందన్నారు. గాజాలో జరుగుతున్న మారణకాండకు వ్యతిరేకంగా మానవత్వం వైపు నిలబడాలని అనుకునే వారంతా పాలస్తీనాకు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దిశ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్స్ నవజవాన్ భారత్ సభ, ప్రోగ్రెసివ్ డాక్టర్స్ లీగ్ ప్రతినిధులతో పాటు పీఓడబ్ల్యూ సంధ్య పాల్గొని పాలస్తీనా ప్రజలకు తమ సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ నిరసన ప్రదర్శనలో పాలస్తీనా మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రేపు పాలస్తీనా సంఘీభావ ర్యాలీ

బర్కత్‌పుర : పాలస్తీనాపై ఇజ్రాయిల్ దేశ యుద్ధోన్మాద దాడులను తక్షణమే నిలిపివేయాలని ఇజ్రాయిల్‌కు వంత పాడుతున్న అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని, శాంతిని నెలకొల్పాలన్న డిమాండ్‌తో ఈ నెల 7న నిర్వహిస్తున్న పాలస్తీనా సంఘీభావం ర్యాలీని జయప్రదం చేయాలని పలు వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీడీఎస్‌యూ జాతీయ నాయకుడు పి. మహేష్, ఎస్ఎఫ్ఐ నగర ప్రధాన కార్యదర్శి అశోక్, ఎస్ఐవో రాష్ట్ర నాయకుడు అబ్బర్, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు శ్యాం తదితరులు మాట్లాడుతూ పాలస్తీనా శాలిడారిటీ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 7న వీఎస్టీ నుంచి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ మీదుగా ఇందిరా పార్కు వరకు పాలస్తీనా సంఘీభావ ర్యాలీ నిర్వహిస్తున్నామని, దీన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. దేశంలోని ప్రజలంతా పాలస్తీనాకు సంఘీభావం తెలపాలని వారు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో విద్యార్థులు వేలాదిగా పాల్గొని పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలపాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంఘీభావ ర్యాలీ కరపత్రాన్ని ఆవిష్కరించారు.



ఇందిరాపార్కు వద్ద జరిగిన సభలో మాట్లాడుతున్న సోషల్ యాక్టివిస్టు భార్గవి



సమావేశంలో పాలస్తీనా సంఘీభావ ప్రదర్శన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ నేతలు జావీద్, శ్రీకాంత్ తదితరులు

పాలస్తీనా సంఘీభావ ప్రదర్శనను జయప్రదం చేయండి

రాంనగర్ : వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 7న హైదరాబాద్‌లో నిర్వహించే పాలస్తీనా సంఘీభావ ప్రదర్శనను జయప్రదం చేయాలని యువజన సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శులు జావీద్, శ్రీకాంత్‌లు పాలస్తీనా సంఘీభావ ప్రదర్శన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. తక్షణమే పాలస్తీనాపై యుద్ధాన్ని ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 7న వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ స్థాయిలో పాలస్తీనా ప్రజలకు సంఘీభావాన్ని ప్రకటించాలని నిర్ణయించామన్నారు. ఈ ప్రదర్శన వీఎస్టీ నుంచి ఇందిరాపార్కు వరకు జరుగుతుందని ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు హస్మిత, మహముద్ తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ టికెట్‌ను యాదవులకే కేటాయించాలి

- జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి

బర్కత్‌పుర, అక్టోబరు 5(ఆంధ్రజ్యోతి) : త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల టికెట్‌ను యాదవ సామాజిక వర్గానికే కేటాయించాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మేకల రాములుయాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్‌పీ ప్రధాన కార్యదర్శి ఒట్టె జానయ్యాయాదవ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేకల రాములు యాదవ్ మాట్లాడుతూ యాదవులకు మూడు ఎమ్మెల్సీ టికెట్లు, చైర్మన్లు, డైరెక్టర్ పదవులను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ సర్పంచి పదవులలో యాదవులకు ప్రాధాన్యత ఇవ్వాలని, లేకపోతే యాదవుల సత్తా చూపిస్తామని ఆయన హెచ్చరించారు. యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వంద కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. టీఆర్‌పీ ప్రధాన కార్యదర్శి ఒట్టె జానకయ్యయాదవ్ మాట్లాడుతూ రాజ్యాధికారాన్ని సాధిస్తేనే బీసీలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన స్పష్టం చేశారు. బీసీలంతా ఒకే తాటిపైకి వచ్చి తమ ఐక్యతను చాటి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ప్రతినిధులు దేవేందర్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, నక్కా శ్రీనివాస్‌యాదవ్, మల్లేష్‌యాదవ్, సింహాయాదవ్, వినోద్‌యాదవ్, రవియాదవ్ పాల్గొన్నారు.



టీఆర్‌పీ ప్రధాన కార్యదర్శి ఒట్టె జానయ్యయాదవ్‌ను సన్మానిస్తున్న యాదవ సమితి నాయకులు

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే గోపాల్

కవాడిగూడ, అక్టోబరు 5(ఆంధ్రజ్యోతి): మానవతా దృక్పథంతో స్వచ్ఛంద సంస్థలు అందించే వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ సూచించారు. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 320ఏ, డిస్ట్రిక్ 320డి, సీనియర్ సిటిజన్స్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో దోమలగూడ గగన్‌మహల్‌లోని ఏవీ కళాశాల ప్రాంగణంలో 22వ ప్రపంచ వయోధికుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై మెగా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ప్రపంచ వయోధికుల దినోత్సవం సందర్భంగా వయోధికులకు నిర్వాహకులు వివిధ రకాల క్రీడాపోటీలు, బతుకమ్మ ఆటలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వయస్సు పైబడిన వారిని ప్రతి ఒక్కరూ ఆదరించి గౌరవించాలని ఆయన సూచించారు. శిబిరంలో పలు ఆస్పత్రులకు చెందిన డాక్టర్లు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ లయన్ దేవేందర్, జవహర్, లయన్ సూర్యప్రకాష్, లయన్ జికె రమణ, లయన్ డాక్టర్ దేవేందర్ బండారి, లయన్ తాళ్ల అంజయ్య, లయన్ రాంరెడ్డి, విజయలక్ష్మీ, నర్సింహరాజు, ఓబుల్‌రెడ్డి, రాఘవేందర్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్ మర్రి పాల్గొన్నారు.



మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

కార్మికుల హక్కుల రక్షణకు పోరాటాలు నిర్మించాలి

- ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ డాక్టర్ సంజీవరెడ్డి

బర్కత్‌పుర, అక్టోబరు 5(ఆంధ్రజ్యోతి) : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ డాక్టర్ జి. సంజీవరెడ్డి ఆరోపించారు. అంబానీ, ఆదానీలకు అనుకూలంగా తీసుకువచ్చిన 4 కార్మిక కోడ్‌లను మోదీ ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల ప్రయోజనాల కోసం గత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన 44 కార్మిక చట్టాలను తక్షణమే పునరుద్ధరించాలని, ఇందుకోసం దేశవ్యాప్తంగా బలమైన పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం బర్కత్‌పురలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో డాక్టర్ జి. సంజీవరెడ్డిని శాలువ, పూలబొకేతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్మికులకు ఆయన దసరా శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమిని పురస్కరించుకొని ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక ఆర్థిక విధానాలను అనుసరిస్తూ కార్మికులను అన్నిరకాలుగా వేధింపులకు గురిచేస్తుందని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ జేఏసీ చైర్మన్ మొగుల్ల రాజిరెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు రాఘవేంద్రరాజ్, శ్రావణ్‌కుమార్, ఎండీ జహంగీర్, చంద్రశేఖర్, రమణారెడ్డి, దేవేందర్, ఎం.రాజా, కె. ఆనంద్‌రెడ్డి, ఎం. రాంచందర్, బి. శంకర్‌ప్రకాష్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.



మాజీ ఎంపీ సంజీవరెడ్డిని సత్కరిస్తున్న ఐఎన్‌టీయూసీ నేతలు

సమాజ సేవ చేసేందుకు యువత ముందుకు రావాలి

- రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రముఖ్ లక్ష్మణాచార్యులు

రాంనగర్, అక్టోబరు 5(ఆంధ్రజ్యోతి) : యువత జాతీయవాదాన్ని అలవర్చుకుని దేశభక్తితో సమాజసేవ చేసేందుకు ముందుకు రావాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రముఖ్ లక్ష్మణాచార్యులు పేర్కొన్నారు. ఆదివారం బాగ్ అంబర్‌పేట డివిజన్ డీడీ కాలనీలోని అహోబిల మఠం కల్యాణ మండపంలో ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని విజయదశమి పర్వదిన ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశాభివృద్ధికి, దేశ సమైక్యతలో యువత స్వచ్ఛందంగా పాల్గొని తమవంతు సేవలు అందించాలని కోరారు. ఆర్ఎస్ఎస్ అనేది మతానికి, ప్రాంతానికి సంబంధించి కాదని జాతీయవాదాన్ని సమాజంలో విస్తృతపరిచేందుకు నిరంతరం కృషి చేస్తుందన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ఆచరిస్తూ స్వదేశీయ వస్తువులను మాత్రమే వినియోగించాలని కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసాచార్యులు, ప్రొఫెసర్లు అక్కినపల్లి పురుషోత్తంరావు, డి.మనోహర్‌రావు, నాయకులు పి.గోవర్ధన్‌రెడ్డి, ఆర్.రాంరెడ్డి, పుట్ట పాండురంగయ్య, ప్రసన్న, పాపారావు, రమా, జగన్, నారన్, దత్తు ముదిరాజ్, సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు గోవర్ధన్‌రెడ్డి, రాంరెడ్డి, ప్రొఫెసర్ పురుషోత్తంరావు, మనోహర్‌రావు తదితరులు

కనులపండువగా దుర్గామాత నిమజ్జన ఊరేగింపు

ముషీరాబాద్, అక్టోబరు 5(ఆంధ్రజ్యోతి) : ముషీరాబాద్, గంగపుత్రకాలనీలో ఆదివారం దుర్గామాత నిమజ్జన ఊరేగింపులు కనులపండువగా సాగాయి. ఓం గంగాభవాని సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నిమజ్జన ఊరేగింపుకు ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ కుమార్, ఎమ్మెల్యే ముఠాగోపాల్, శాసనసభ మాజీ స్పీకర్ మధుసూదనాచారి, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, మాజీ కార్పొరేటర్ సరితాగోవింద్, బీజేపీ రాష్ట్ర నాయకులు బిజ్జి రవి, చారి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అశోక్‌కుమార్, కె. బాబూరావు, వై. శ్రీనివాస్‌రావు, శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఊరేగింపులో పాల్గొని కళాకారులతో నృత్యాలు చేసి భక్తులను ఉత్సాహ పరిచారు. ఈ ర్యాలీలో జానపద కళాకారులు, సినీ హీరో జూనియర్ ఆర్టిస్టులు బాలకృష్ణ, నాగార్జున, మహేష్‌బాబు, కాంతారా సినిమా హీరో రిషప్ శెట్టి, ఆర్టిస్టులు ఊరేగింపులో ఆకర్షనీయంగా నిలిచారు. విశేషంగా ఆకట్టుకున్న జానపద కళాకారుల నృత్యప్రదర్శనలు. అమ్మవారి ఊరేగింపు పార్శిగుట్ట చౌరస్తా, రాంనగర్ మీదుగా ట్యాంక్‌బండ్‌కు తరలించారు.



దుర్గామాతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్‌కుమార్, ముఠా జైసింహ



దుర్గామాతకు పూజలు చేస్తున్న మాజీ స్పీకర్ మధుసూదనాచారి, నాయకులు జి.గోవింద్

చిక్కడపల్లి : జై యువసేన అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైన జై మాతాది అసోసియేషన్ దుర్గామాత మండపంలో కొలువుదీరిన అమ్మవారి నిమజ్జన ఊరేగింపు కనులపండుగగా నిర్వహించారు. జవహర్‌నగర్‌లోని మండపం వద్ద ఊరేగింపును ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ యువనేత ముఠా జైసింహలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ముఠా గోపాల్ మాట్లాడుతూ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ముషీరాబాద్‌లో వైభవోపేతంగా ప్రశాంతవాతావరణంలో జరిగాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాకేష్‌కుమార్, మాజీ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

పెంచిన బస్సు చార్జీలను ఉపసంహరించుకోవాలి : టీడీపీ

రాంనగర్, అక్టోబరు 5(ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ హైదరాబాద్‌లో తిరిగే ఆర్టీసీ బస్సుల టికెట్ల ధరలను అమలులోకి తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు పి.సాయిబాబా తీవ్రంగా ఖండించారు. బస్సు రూట్‌లోని స్టేజీల వారీగా రూ. 5 నుంచి 10 వరకు టికెట్ ధరను పెంచి ప్రయాణికుల నుంచి వసూలు చేయడం సామాన్యుడి నడ్డీ విరిచిందని ధ్వజమెత్తారు. ఆదివారం పార్టీ నగర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చార్జీల పెంపుతో బస్‌పాసులు, డేపాస్‌లతో ప్రయాణాలు చేసే విద్యార్థులపై ఒక్కొక్క ప్రయాణికుడిపై నెలకు రూ.300 నుంచి రూ. 500 వరకు అదనపు భారం పడే అవకాశం ఉందని, ఈ బస్సు చార్జీల పెంపుతో ప్రయాణికులు తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వెంటనే పెంచిన చార్జీల ధరలను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నల్లెల కిషోర్, బాల్‌రాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యం ఉచితంగా అందించాలి

బర్కత్‌పుర, అక్టోబరు 5(ఆంధ్రజ్యోతి) : విద్య, వైద్యాన్ని ప్రభుత్వం జాతీయం చేయాలని భారతీయ జవాన్ కిషాన్ పార్టీ జాతీయ కోఆర్డినేటర్ మోహన్‌రావు డిమాండ్ చేశారు. పాలకులు అనుసరిస్తున్న విధానాల వల్ల విద్యా వైద్యం పేదలకు అందని ద్రాక్షపండుగా మారిందని, కార్పొరేట్ శక్తులే దీనిని శాసిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమర్థవంతమైన పాలన ప్రజలకు అందించాలని, పెండింగ్ కేసులను లోక్ అదాలత్ ద్వారా తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తమ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా జన్నుమంత్ శ్రీనివాస్‌ను ఆయన అధికారికంగా ప్రకటించారు. సమావేశంలో పార్టీ నేతలు శ్రీరాం, సురేందర్‌నాథ్, రాజేశ్వర్‌రావు, వేణుగోపాల్, మహిళా అధ్యక్షురాలు నిరీషా, కార్యదర్శి సునిత, హనుమంతరావు, సత్యప్రసాద్, మాధవరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

గడ్డం వెంకటస్వామికి ఘన నివాళి



గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా ఆదివారం ఆయన విగ్రహానికి గ్రేటర్ హైదరాబాద్ మాలసంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్, రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ముఖ్య సలహాదారులు కొరివి వేణుగోపాల్, చైర్మన్ మందాల భాస్కర్, గౌరవ చైర్మన్ చెరుకు రాంచందర్, కన్వీనర్ నల్లాల కనకరాజు, చీఫ్ కోఆర్డినేటర్ తాళ్ల రవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కాక సేవలను కొనియాడారు. - కవాడిగూడ, ఆంధ్రజ్యోతి



వెంకటస్వామి జయంతిని పురస్కరించుకుని డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం బాగ్‌లింగంపల్లిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి వివేక్ వెంకటస్వామి సతీమణి, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ సరోజ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. - రాంనగర్, ఆంధ్రజ్యోతి



కేంద్ర మాజీ మంత్రి జి. వెంకటస్వామి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలువేసి నివాళులర్పిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నేత, డా. బీఆర్ అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాత శివకుమార్(జగన్) తదితరులు - చిక్కడపల్లి, ఆంధ్రజ్యోతి

ఎన్నికల్లో వడ్డెరులకు ప్రాధాన్యం కల్పించాలి

రాంనగర్ : రాష్ట్రంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెరులకు ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్‌లకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ వడ్డెర సంఘం నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్డెరులకు తగు ప్రాతినిధ్యం కల్పించని పక్షంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తమ వడ్డెర బిడ్డను ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలబెడతామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వడ్డెర సంఘం, చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. కార్యక్రమంలో తెలంగాణ వడ్డెర సంఘం, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి అయిలమల్లు, కోశాధికారి గుర్రం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు శివరాత్రి భిక్షం, సూర వెంకన్న పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు సందీప్‌కు పితృవియోగం

ముషీరాబాద్ : బీఆర్ఎస్ భోలక్‌పూర్ డివిజన్ సీనియర్ నాయకుడు సందీప్ తండ్రి రవికుమార్(53) గుండెపోటుతో మృతిచెందారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్‌రావులు సందీప్ నివాసానికి వెళ్లి రవికుమార్ భౌతిక కాయం వద్ద నివాళులర్పించారు. సందీప్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు. అంత్యక్రియలు ఆదివారం సాయంత్రం దోమలగూడలోని శ్మశానవాటికలో జరిగాయి.